ఈనాడు
హనుమకొండ
సోమవారం సెప్టెంబరు 1, 2025

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**పెద్దపెండ్యాల (ధర్మసాగర్), న్యూస్‌టుడే:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని దిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ ఛైర్మన్ రవికిరణ్, రచన ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వి.రాకేష్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాలలోని పాఠశాల ఆవరణలో ఆగస్టు 23 నుంచి కొనసాగుతున్న ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. వివిధ క్రీడాంశాల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.



బాస్కెట్‌బాల్‌లో తలపడుతున్న బాలికలు